70 ఏళ్ల నిరీక్షణకు తెర

- ఇన్నాళ్లూ అద్దె భవనంలోనే బొట్టుగూడ పాఠశాల
- రూ.3 కోట్లతో స్కూల్‌కు భవనం నిర్మిస్తున్న ప్రతీక్ ఫౌండేషన్
- ఇప్పటికే ప్రారంభమైన పనులు


బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాల సొంత భవన నిర్మాణం కోసం జరుగుతున్న పనులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలో 70 సంవత్సరాల చరిత్ర కలిగిన బొట్టుగూడ హైస్కూల్‌కు సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. 70 ఏళ్లుగా దీనిపై ఎవరూ దృష్టి సారించకపోవడంతో అద్దె భవనాల్లోనే విద్యార్థులకు విద్యాబోధన జరిగింది. అద్దె భవనంలో ఎన్నో సమస్యలు వెంటాడినా పేద విద్యార్థులు ఇక్కడే విద్యనభ్యసించారు. అద్దె భవనంలో పాఠశాల కొనసాగుతున్న విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.. ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బొట్టుగూడ ప్రాంతం ప్రకాశం బజారులోనే సొంత భవనం నిర్మించాలని నిర్ణయించారు. కలెక్టర్‌తో చర్చించి పాత ప్రభుత్వ క్వార్టర్ స్థలాన్ని బొట్టుగూడ హైస్కూల్ కోసం కేటాయించారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3 కోట్ల రూపాయలు ఖర్చు చేసి అత్యాధునిక సౌకర్యాలతో కొత్త భవనం నిర్మాణం చేపడుతున్నారు. ఇప్పటికే పిల్లర్ల కోసం గుంతలు తీసి పనులు ప్రారంభించారు.

ఇన్నేళ్లు ఇబ్బందులు పడిన విద్యార్థులు

నల్లగొండ పట్టణంలో చరిత్ర కలిగిన బొట్టుగూడ హైస్కూల్‌లో ఎంతోమంది విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ప్రభుత్వ పాఠశాలకు 70 ఏళ్లు గడిచినా సొంత భవనం లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అద్దె భవనంలో కొనసాగిన పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు సరిపడా లేకపోవడంతో నానా అవస్థలు పడ్డారు. పట్టణ నడిబొడ్డున ప్రభుత్వ పాఠశాలకు ఇన్నాళ్లు సొంత భవనం కూడా లేకపోవడం గమనార్హం. ఎట్టకేలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఔదార్యంతో బొట్టుగూడ హైస్కూల్ భవనానికి సొంత భవనం నిర్మాణం నిర్మిస్తుండడతో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

300 మంది విద్యార్థులకు ప్రయోజనం

బొట్టుగూడ హైస్కూల్‌తోపాటు ప్రాథమిక స్కూల్‌కు కూడా సొంత భవనాలు లేని విషయం తెలిసిందే. హైస్కూల్‌లో 150 మంది, ప్రైమర్ స్కూల్‌లో 150 వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరి కోసం కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ పేరు మీద రూ.3 కోట్లతో జీ ప్లస్ 3 అంతస్తుల భవనాన్ని నిర్మించనున్నారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. సాధ్యమైనంత తొందరగా భవన నిర్మాణం పూర్తి చేయాలని నిర్ణయించారు. భవన నిర్మాణం పూర్తయితే ఉపాధ్యాయులకు, 300 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.

ఆధునిక హంగులతో నిర్మిస్తున్నాం



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ పేరు మీద విద్యార్థుల కోసం ఆధునిక హంగులతో బొట్టుగూడ హైస్కూల్‌కు కొత్త భవనం నిర్మిస్తున్నాం. 70 ఏళ్ల చరిత్ర కలిగిన హైస్కూల్‌కు సొంత భవనం లేని విషయాన్ని తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి.. తన కుమారుడి పేరు మీద సొంతంగా ఖర్చులు భరించి భవనం నిర్మిస్తున్నారు.

– ఎంవీ.గోనారెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి


వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

చండూరు : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం చండూరు మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులతో కలిసి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ధనంజయగౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలన్నారు. కార్మికులకు మూడు నెలల జీతాలు రాలేదని, 11 నెలల ఈఎస్ఐ పీఎఫ్ రావడం లేదని, వారి జీతంలో మాత్రం అధికారులు కటింగ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోగుదాల వెంకటేశం, చిట్టిమల్ల లింగయ్య, కత్తుల సైదులు, నల్ల గంటి లింగస్వామి, నగేష్, పెద్ద వెంకన్న, ఇరిగి యాదయ్య, ధనయ్య, సుధాకర్, శ్రీరాములు, చిన్న వెంకన్న, దుర్గయ్య, చిన్న రాజు, అలివేలు, చంద్రమ్మ, కలమ్మ, బక్కమ్మ, ముత్తమ్మ, రవమ్మ, అన్నెపర్తి ఎల్లమ్మ, రేణుక, రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐలో కంటి వైద్య శిబిరం


కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

నల్లగొండ: భారత ఆహార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి అక్టోబరు 2 వరకు స్వచ్ఛతా హీ సేవ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎఫ్‌సీఐ సిబ్బంది, సఫాయి కార్మికులకు కంటి వైద్యులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఎఫ్‌సీఐ ఏజీఎం రాఘవేంద్రసింగ్, ప్రసాద్, రఘుపతి, రవికుమార్, రాజేష్, జయకుమార్, పట్నాయక్, సతీష్‌రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

నాంపల్లి : విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని నర్సింహులగూడెం గ్రామ రైతులు శుక్రవారం నాంపల్లిలో విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. గ్రామంలో విద్యుత్ సమస్య ఉన్నదని సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నా అధికారులు తమకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బాల్గూరి కరుణాకర్, యాదయ్య, జెట్టి వెంకన్న, బెల్లకొండ నాగరాజు, కాటం శివరాజు, శంకర్, నర్సింహ, ఏడ్ల వెంకన్న, జింకల సైదులు తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత


స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ ఎనిమిదో విద్యార్థులకు పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ రాంరెడ్డి సమకూర్చిన ఎన్ఎంఎంఎస్(నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్) స్టడీ మెటీరియల్‌ను శుక్రవారం హెచ్ఎం కొసనం కరుణాకర్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోగికార్ మాధవి, మధుమతి, చిలుకరాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్, పద్మజ, కవిత, సైదులు, శైలజ, ప్రసన్న, మంజుల, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్ అరికట్టాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న రైతులు

నాంపల్లి : మండలంలోని కేతపల్లి గ్రామంలో అన్‌రావు చెరువు వద్ద జరుగుతున్న అక్రమ మైనింగ్‌ను అధికారులు అరికట్టాలని కోరుతూ శుక్రవారం నాంపల్లి తహసీల్దార్ దేవసింగ్‌కు రైతులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సుమారు 15 ఎకరాల వరకు చెరువును కబ్జా చేసి గొర్రెలు, పశువులను మేపుకుంటున్న రైతులపై కేసులు పెడుతున్న భూస్వామిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఏనుగులబండను సైతం బ్లాస్టింగ్ చేసి రాళ్లను హైదరాబాద్‌కు తరలిస్తున్నారని వివరించారు. అక్రమ వ్యాపారాన్ని అరికట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాజబోయిన వెంకటయ్య, చంద్రయ్య, యాదయ్య, సత్యనారాయణ, భిక్షమయ్య, ఏడుకొండల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మునుగోడు: తమ గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడు మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మియాదగిరి, మాజీ సర్పంచ్ నడిపల్లి యాదగిరి, నిమ్మల స్వామి, ఎర్రమాద వెంకన్న, మాదగోని దేవలోకం, భీమగోని స్వామి, మాదగోని రుషిగౌడ్, భీమగోని ముత్యాలు, బోయపల్లి వెంకన్న, శంకర్, దొడ్డి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం

మునుగోడు: మండలంలోని పులిపలుపుల నుంచి ఊకొండి ఎక్స్‌రోడ్డు, పులిపలుపుల నుంచి బీరేల్లిగూడెం వరకు రూ. 2.35 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 2.3 కిలో మీటర్ల బీటీ రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, ఉపాధ్యక్షుడు దోటి నారాయణ, పందుల అంజయ్య, ముక్తార్ పాష, సాలయ్య, కంభంపాటి రాజశేఖర్, పగిడిమర్రి వెంకటచారి, పాలకూరి నర్సింహ, కంభంపాటి రవి తదితరులు పాల్గొన్నారు.


పనులు ప్రారంభిస్తున్న నాయకులు

మసీద్ కమిటీ ఎన్నిక

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో శుక్రవారం మసీద్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ హషంఫారుఖీ, ఉపాధ్యక్షుడిగా ఎండీ అక్బర్‌అలీ, కోశాధికారిగా షేక్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అస్రారుద్దీన్, కార్యవర్గ సభ్యులుగా ఎస్.కె పాషా, ఎండీ హుస్సేన్‌షరీఫ్, సయ్యద్ యాకుబ్‌అలీ, ఎండీ ముస్తఫాఖాన్, ఎండీ ఆర్షద్, ఎండీ అఖిల్, ఎండీ తబ్రేజ్, ఎండీ ఖాజాఅజీముద్దీన్‌లును ఎన్నుకున్నారు. గౌసోద్దిన్‌ఖురేషి, ఫయాజ్ అలీఖాన్, రహీమ్‌షరీఫ్, యూసఫ్‌ఖాన్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త వేరుచేసే విధానంపై అవగాహన


చెత్త వేరు చేసే విధానాన్ని చూపిస్తున్న మున్సిపల్ సిబ్బంది

నల్లగొండ టూటౌన్ : తడి చెత్త, పొడి చెత్తను మహిళలు ఇంట్లోనే వేర్వేరుగా డబ్బాల్లో వేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని వివిధ కాలనీల్లో శుక్రవారం ప్రజలకు చెత్త వేరు చేసే విధానంపై ఆయన అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రకాశం బజారులోని కూరగాయల మార్కెట్‌లో రోడ్ల వెంట కూరగాయలు పడవేయవద్దని వ్యాపారులకు సూచించారు. పలు పార్కుల్లో చెత్తాచెదారాన్ని మున్సిపల్ సిబ్బందితో తొలగింపజేయించారు. అనంతరం మటన్, చికెన్ వ్యాపారులు పారిశుద్ధ్యం, పరిశుభ్రతకు తీసుకోవాల్సిన అంశాలపై మటన్, చికెన్ వ్యాపారులకు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, నాగరాజు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి


సభ్యత్వం అందజేస్తున్న ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్న మోదీకి అండగా నిలిచి దేశాభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఎన్జీటీ మార్కెట్లో వ్యాపారులకు బీజేపీ సభ్యత్వాన్ని వారు అందజేసి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపారని అన్నారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సభ్యత్వం కలిగిన పార్టీ కేవలం బీజేపీ మాత్రమే అన్నారు. యువత, వ్యాపారులు, మేధావులు కార్మికులు బీజేపీలో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ, బీజేపీ పట్టణ కన్వీనర్ మిర్యాల వెంకటేశం పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

నల్లగొండ రూరల్: బూత్ స్థాయిలో బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎస్.రెడ్డి అన్నారు. నల్లగొండ మండలంలోని నర్సింగ్‌బట్లలో శుక్రవారం జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి కార్డులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, పోతేపాక సాంబయ్య, బోగరి అనిల్‌కుమార్, తిరుమలేష్, పనస సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు మంజూరు చేయాలని ధర్నా


ధర్నా చేస్తున్న కార్మికులు

తిప్పర్తి : పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతర ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు భీమగాని గణేశ్ మాట్లాడుతూ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకుంటే నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంత్రాల మంగమ్మ, కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, మైనం మల్లయ్య, అంజయ్య, వెంకన్న, పోకల రాములు, కల్పన, సైదులు, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


పోషణ మాసోత్సవంలో పాల్గొన్న సీడీపీఓ లావణ్య

చండూరు : చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీఓ లావణ్య అన్నారు. మండల పరిధిలోని బోడంగిపర్తి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన పోషణ మహోత్సవంలో ఆమె పాల్గొని మట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ అదేవిధంగా అంగడిపేట గ్రామంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ వెంకటమ్మ, సూపర్‌వైజర్ సుజాత, యాదమ్మ, హెచ్ఎం సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ లడ్డూ వేలం పాట రూ.55,016

మునుగోడు: మండల కేంద్రంలోని గరుడ యువ సేన ఆధ్వర్యంలో శ్రీ విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహం లడ్డూ వేలం పాట రూ. 55016 పలికింది. ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం లడ్డూ వేలం వేయగా మునుగోడు పట్టణానికి చెందిన బీసం విజయ్‌కుమార్‌యాదవ్ లడ్డూ దక్కించుకున్నారు.


ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని పరిశీలించేందుకు వచ్చిన డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్


సొరంగ మార్గంలోకి వెళ్లే ప్రత్యేక వాహనం(మినీ ట్రైన్) వద్ద జన సందోహం


మన్నెవారిపల్లి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద జన సందోహం


సొరంగ మార్గాన్ని పరిశీలించేందుకు మినీ ట్రైన్‌లో వెళ్తున్న ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, బాలునాయక్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్


సమీక్ష సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

క్లుప్తంగా

సర్టిఫికెట్ల పంపిణీ


సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు

నల్లగొండ టౌన్: ప్రధాని మంత్రి విశ్వకర్మ నిధులు సద్వినియోగం చేసుకుని ఆదాయ వనరులు పొందాలని పిట్‌కో సెంటర్ కోఆర్డినేటర్ దాసరి శేషు అన్నారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ ప్రాజెక్టు ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా గొల్లగూడలోని పిట్‌కో సెంటర్‌లో శిక్షణ పొందినవారికి శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 రకాల కులవృత్తులకు తమ సెంటర్‌లో అయిదు రోజుల పాటు శిక్షణ ఇస్తు ప్రతి రోజు రూ.500 ఇవ్వడంతో పాటు మధ్యాహ్న భోజనం ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు. కొత్తగా చేరేవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయా బ్యాంకు మేనేజర్లు, శిక్షణ అధికారి రాకేష్, సిబ్బంది క్రాంతికుమార్, వెంకన్నయాదవ్, కృష్ణవేణి, మేడి యాదయ్య, శ్రీకాంత్, ప్రేమలత పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


చెక్కు అందజేస్తున్న మంద ప్రభాకర్

చండూరు : మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమాశంకర్ కుటుంబాన్ని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు మంద ప్రభాకర్ శుక్రవారం పరామర్శించి లక్ష రూపాయల విలువ గల చెక్కు అందించారు. కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జ్ నేరెళ్ల ప్రభుదాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెల ధర్మేందర్, రాష్ట్ర కార్యదర్శి ఐతరాజు అంబేద్కర్, జిల్లా అధ్యక్షుడు ఏకుల రాజారావు, పంబాల అనిల్ , మహిళా కన్వీనర్లు లలితా బాయి, గీతా తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం(ఒకటవ వార్డు)కు చెందిన నాగిళ్ల సుధాకర్ (40) గుండెపోటుతో గురువారం రాత్రి మృతి చెందాడు. సుధాకర్ మృతదేహాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బోడ స్వామి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకుడు నూతి సైదులుముదిరాజ్ రూ.ఐదు వేలు అందజేశారు.

పీఆర్‌టీయూ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మణిరాజు



నల్లగొండ: పీఆర్‌టీయూ తెలంగాణ నల్లగొండ జిల్లా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏపీ లింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఆదిమల్ల మణిరాజు నియమితులయ్యారు. ఈ మేరకు పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

కట్టంగూర్ : ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ కట్టంగూర్ మండల అసోషియేషన్ సమావేశం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కట్టంగూర్‌లో జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా వేముల బొబ్బిలి రాజాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుడిసె రవి, కోశాధికారిగా కాడింగ్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల కమిటీ మెంబర్లు నాగోజు వెంకటచారి, యల్మకంటి వెంకన్న, వీరాలాల్, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ నక్క జానయ్య, జిల్లా ఉపకోశాధికారి గుమ్మడివెల్లి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి జిల్లేపల్లి వెంకట్, వేణు, ఫోటో గ్రాఫర్లు సత్యనారాయణచారి, ఇంద్రకంటి సాయికుమార్, ఎల్మకంటి శ్రీను, తుకారాం, సురేష్, కొండయ్య, చిన్నబాబు, శిగ శ్రీను, విక్టరీ, దాసరి సతీష్, రవి, కోటేష్ పాల్గొన్నారు.

ఆలయానికి వితరణ

చండూరు : పట్టణంలోని మార్కండేశ్వర, వేంకటేశ్వర స్వామి ఆలయాల అభివృద్ధి కోసం గుంటి విశ్వనాథ్ జ్ఞాపకార్థం ఆయన భార్య వజ్రమ్మ, కుమారుడు గుంటి నరేందర్, అశ్వినిలు రూ.75,116 విరాళాన్ని శుక్రవారం ఉభయ ఆలయాల ట్రస్ట్ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, చండూరు మున్సిపల్ కౌన్సిలర్ గుంటి వెంకటేశం, గుంటి రామలింగం, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు రాపోలు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, చిట్టిప్రోలు వెంకటేశం, తిరందాసు శ్రీనివాసులు, రాపోలు వెంకటేశం, ఏలె శ్రీనివాసులు, గుర్రం రాము తదితరులు తదితరులు పాల్గొన్నారు.


విరాళం అందజేస్తున్న దాతలు